

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

07 నవంబర్,2024 గురువారం పేజీలు:11

www.epaper.navabhoomi.in




# కుల గణన తోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి

- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
- స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొదటిసారి కుల గణన
- కొండా సురేఖ, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి
- భారత్ జోడు యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కుల గణన
- తెలంగాణ దేశానికి ఆదర్శంగా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి
- సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మంత్రులు





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ ,పర్యావరణ ,దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ లు అన్నారు. బుధవారం ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే సంగారెడ్డి పట్టణం విద్యానగర్ కాలనీలో ని వార్డు నెంబర్ 31 లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో మంత్రి కొండా సురేఖ, ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ , కుల గణన కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. స్వతంత్రం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం దేశంలో 1831లో కులగణన కార్యక్రమం నిర్వహించిందన్నారు. స్వతంత్రం వచ్చాక ఈ ప్రభుత్వం కొలగలనని చేపట్టలేదు అన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు , గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు. నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు . 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రము ఆదర్శంగా నిలవాల ని అన్నారు . 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ను నియమించి కుల గణన కార్యక్రమం చేపట్టినట్లు సంగారెడ్డి జిల్లాలో సుమారు నాలుగు లక్షల పైచిలుకు కుటుంబాలు కు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ను వివిధ కోట రూపంలో ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు రాష్ట్రంలో కులాలవారీగా జనాభా వారి ఆర్థిక రాజకీయ పరిస్థితులు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ సర్వేలో కులంతో పాటు ఉపకులం కూడా నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కుల గణన జరగకపోవడంతో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా రాజకీయపరంగా సామాజికపరంగా నష్టపోతున్నారని అన్నారు. కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన ఆర్థిక సామాజిక పరిస్థితుల ఆధారంగా అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్నో రోజులుగా ప్రజలు కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సుమారు 55 అంశాలకు సంబంధించి సర్వే జరుపనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా ,మతాలవారీగా ,కుటుంబాల ఆర్థిక, రాజకీ య, సామాజిక ,స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకొని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమాచారమంతా గోపంగా ఉంటుందన్నారు .సామాజిక లెక్క సరిగా ఉంటే ,మన హక్కులను మనమే పొందవచ్చని తెలిపారు . సెర్వే ద్వారా అన్నిసామజిక వర్గాలకు సమన్యాయం అందుతుందన్నారు . ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంస్కారం లేని విద్య నిరార్థకం 5




# బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**నవభూమి న్యూస్ ఆసిఫాబాద్ నవంబర్ 6, 2024 :** బాలికల విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ లతో కలిసి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు లేకపోతే మానవజాతికి మనుబడలేదని, మహిళల అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాలికలు, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, విద్య, శాస్త్ర, సాంకేతిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడి రాణిస్తున్నారని, ఇటీవల సివిల్ పరీక్షలలో మహిళలే ప్రథమ స్థానాలు సాధిస్తున్నారని అన్నారు. బాలికలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఏకాగ్రతతో కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంక్షేమంలో భాగంగా విద్య, వైద్యం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని, భేటీ బచావో - భేటీ పడవు కార్యక్రమం ద్వారా బాలికల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో బాలికల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులకు బహుమతులు అందజేశారు. జిల్లాలోని 32 బాలికల ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థినులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాలికలు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాలికల సంక్షేమం పట్ల అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని బాలికలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. బాలికలు వారి తల్లిదండ్రులపై ప్రేమతో కష్టసుఖాలలో భాగస్వాములు అవుతారని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జి. సి. డి. ఓ. శకుంతల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, సి. డి. పి. ఓ. లు, సూపర్వైజర్లు, అంగన్వాడి, సఖి సిబ్బంది, జిల్లా మహిళా సాధికారత సంస్థ సిబ్బంది, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల బీ ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకులు హేమాజిపూర్ గ్రామానికి చెందిన ముత్తనోళ్ల రామకృష్ణ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరైనారు. బుధవారం ఈ మేరకు షాద్నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి: మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని మహబూబ్ నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన కోట్ల అరుణ్ రెడ్డి మల్లేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛమైన తాగునీటికి ప్రాధాన్యతనిస్తున్నారని ప్రజలకు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు స్వచ్ఛమైన తాగునీరును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యురెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, యాదిరెడ్డి, నారాయణరెడ్డి, దండు శ్రీశైలం, వెంకటరాజు, ఆవ రాములు, చెన్నారెడ్డి, బంగారు వెంకటేష్, శ్రీశైలం, సతీష్, మల్లేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డిఓ మహిపాల్

**నర్సాపూర్-నవభూమి:** వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా వరస క్రమంలో తేమశాతం చూసుకొని ధాన్యాన్ని తూకం వేయాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ సూచించారు. బుధవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు అలాగే ధాన్యం తూకం వేసే కాంటను పరిశీలించారు రైతులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు ఆయన వెంట తహసిల్దార్ గఫర్ మియా, ఆర్ ఐ ప్రభాకర్, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## నేరస్థులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలి

- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం అందించాలి
- మల్టీ జోన్ -2 ఐజి వి సత్యనారాయణ




**వికారాబాద్ నవంబర్ 6 నవభూమి జిల్లా ప్రతినిధి-** మల్టీ జోన్-2 ఐ జి వి సత్యనారాయణ బుధవారం వికారాబాద్ జిల్లాలోని నవాబు పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఐ జి కి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పుష్పా గుచ్చం ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. పోలీస్ పోలీస్ అధికారులతో ఐ జి గౌరవందనం ఇవ్వడం జరిగింది. అనంతరం నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. అనంతరం ఐ జి అధికారులు, సిబ్బందితో మాట్లాడి పోలీస్ స్టేషన్ ఫైల్స్ ను పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని అన్నీ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని వాటి యొక్క స్థితిగతులపై చర్చించారు. ఇట్టి కార్యక్రమం లో ఐ జి ఎటువంటి ఫైల్ పెండింగ్ లో పెట్టరాదని ప్రతి కేసులోని నేరస్థునికి శిక్ష పడేవిదంగా చర్యలు తీసుకోవాలని, ఇన్వెస్టిగేషన్ అధికారి క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయాలని నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకూడదని తెలియజేశారు. కేసుల ఛేదనలో మంచి ప్రతిభ కనబరుస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకోరవలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే న్యాయం అందించి, జిల్లాలో ప్రజలకు పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించాలని అన్నారు.పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా




అధికారులకు సూచించారు. పోలీస్ శాఖలో అమలు పరుస్తున్న వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క పోలీసు సాంకేతికంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నూతన సాంకేతిక విషయాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటువంటి నేరాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని బ్లూ కోల్ట్స్ , పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వారు విజిబుల్ పోలీసింగ్ చేయాలని ప్రతి రోజు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అవసరమైతే రౌడీ సీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు,సైబర్ నేరాలు జరగకుండా ప్రజలలో అవగాహన పెంచాలని ఆదేశించారు జరిగింది ఐజి పోలీస్ అధికారులు,సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చాలని,పోలీస్ స్టేషన్ పరిసలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ,మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ నవాబ్ పేట్ ఎస్ఐ , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతుల సమస్యలపై 9న ధర్నా: ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**నర్సాపూర్ నవభూమి:** మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు ఈనెల 9న ప్రోగ్రాం కొల్చారం మండలంలో కరారు అయినదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న ఘనపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ తో పాటు కాంగ్రెస్ హయాంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ కొనుగోలు చేయక కాలయాపన చేస్తున్నారని సన్న రకం వరి ధాన్యానికి బోనస్ విషయమై ఇవేకాక అనేక రకాల సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారని రైతుల పక్షాన ఆనాడు కెసిఆర్ హయాంలో రైతులు అధైర్య పడలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భయం గుప్పెట్లో రైతులు ఉన్నారని రైతు సమస్యలపై రైతు ధర్నా కార్యక్రమాన్ని మండల బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందర స్థల పరిశీలన చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని ఇప్పటివరకు రైతులకు పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ జరగలేదని రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్ తదితర రైతుల సమస్యలపై ధర్నా కార్యక్రమం ఉన్నందున ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచేందుకు రైతుల స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, యువత అధ్యక్షులు సంతోష్ రావు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అరిగి రమేష్ ,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కాశీనాథ్, చిట్యాల యాదయ్య, నాగూర్ మనోహర్, రవితేజ రెడ్డి, రాజా గౌడ్, గౌరీ శంకర్, నెల్లి రాజు, రవీందర్, సురేష్ గౌడ్, పాంర్ర వెంకటేశం వివిధ హెూదాలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**చర్ల నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగాకాంతారావు చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్, కో కన్వీనర్ గా దొడ్డి తాతారావు, అయినవోలు పవన్ కుమార్ లను నియమించడం పట్ల చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు, అయినవోలు పవన్ కుమార్లు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ బలోపే తనికి కృషి చేస్తామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని పటిష్ట పరిచి కార్యకర్తలను సైనికులుగా తయారు చేస్తామని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా పాటు పడతామని, నూతనంగా నియమించబడిన చర్ల పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ తెలియజేశారు. మా మీద ఎంతో నమ్మకంతో పార్టీ బాధ్యతలు మాకు అప్పగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావుకి, భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కి, మానె రామకృష్ణ కి, చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు టి.ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావీద్ అలీ సన్మానం



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గొల్ల అంజయ్య ప్రమాణ స్వీకరానికి విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయాల చైర్మెన్ డా,,రియాజ్‌ను సంగారెడ్డి జిల్లా గ్రంధాలయల చెర్మెన్ గొల్ల.అంజయ్య ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా సమక్షంలో...సంగారెడ్డి టి.ఎన్జీ.వో జిల్లా అధ్యక్షులు ఎం.డీ.జావీద్ అలీ కార్యదర్శి వి.రవి ఆధ్వర్యంలో సంఘం తరపున ఘనంగా సన్మానించినారు. ఈసందర్భంగా ఎం.డీ.జావీద్ అలీ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో ఒక గంట పాటు గ్రంధాలయాలకు వెళ్లి నైపుణ్యం పెంచుకోవాలని తెలిపినారు. అదేవిధముగా, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు కుడా గ్రంథాలయాలకు వెళ్లి నైపుణ్యం పెంచుకోని పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు, ఇట్టి కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకటరెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్, వి.విజయ్ కుమార్, రవి కృష్ణ, పట్టణ అధ్యక్షులు వెంకటేశం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద రోగులకు వరంలాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

### మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట నవంబర్ 6 నవభూమి ప్రతినిధి-** నిరుపేద ప్రజలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వరం లాంటిదని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి సహాయ నితిపచకం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని కూడా కొనసాగిస్తూ నిరుపేద ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు ఈ పథకాన్ని గ్రామాల్లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సిరాజ్యుద్దీన్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు బోగ్గత పటేల్ ఎజా స్ పటేల్ మహేందర్ చారి బాల్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టీచర్లకు ఎన్నికల హామీలు అమలు చేయాలి

- టీచర్లకు ఎన్నికల హామీలు అమలు చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు -బలాస్టి రమేష్
- కేజీబీవీలలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి
- సర్వీస్ రూల్స్, రెగ్యులర్ స్కేల్స్ అమలు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి
- మెడికల్ రియాంబర్స్‌మెంట్, హెల్త్ కార్డు సౌకర్యాలు అందించాలి
- మరణించిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- కుల గణన ఆధారంగా ఒక్క పూట బడుల విధానాన్ని రద్దు చేయాలి
- అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి




**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గంగారం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ ఆగస్టు 2004లో భారతదేశ వ్యాప్తంగా ఆర్భాటంగా ప్రారంభించిన కస్తూరిబా గాంధీ విద్యాలయాలు సమస్యలకు నిలయంగా మారాయి. ఎన్నికలలో వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం అట్టి పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమయానికి వేతనాలు అందించాలని తక్కువ వేతనాలతో పనిచేస్తున్నావారి పోస్టుల రెన్యువల్ విధానాన్ని రద్దుచేసి, సర్వీస్ రూల్స్ రూపొందించి రెగ్యులర్ స్కేల్సు ప్రకటించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందులో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు మెడికల్ రియంబర్స్మెంట్ మరియు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , ప్రభుత్వం వారి వాగ్దానాలను అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఇకనైనా వారు స్పందించి కేజీబీవీ లలో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాప్ కు న్యాయం జరిగేలా చూడాలని అందులో విద్యను అభ్యసించే విద్యార్థినిలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని దానితో పాటుగా పూర్తిస్థాయిలో పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు కుల గణన పేరిట. ఒక్కపూటబడుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయము ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడాని కె నని ఒక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఒకేరోజు కాకుండా ఒక్కరోజు కులగనన చేసిన ఉపాధ్యాయుడు మరుసటి రోజు పాఠశాలకు వెళ్లేలా సర్దుబాటు చేస్తూ పాఠశాలలు కొనసాగేలా చూడాలన్నారు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న డి ఏ లను ప్రకటిస్తూ పి ఆర్ సి ని అమలు చేయాలన్నారు ఆర్భాటంగా ప్రారంభించబోయే సమీకృత గురుకులాలలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధంగా దాని విధివిధానాలు ఉండాలని కోరారు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో గంగారం మండలాధ్యక్షులు పె నక వీరస్వామి కొత్తగూడ మండల అధ్యక్షులు తోట రమేష్ నెల్లికుదురు మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





**ఆసిఫాబాద్ నవభూమి న్యూస్ నవంబర్ 6, 2024 :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలు కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ కాలనీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని, సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులోని సీసీ,డ్రైనేజీ పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు



**కల్వకుర్తి, నవంబర్ 06,(నవభూమి ప్రతినిధి):-** కల్వకుర్తి మున్సిపాలిటీ పట్టణంలోని 8వ వార్డు లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా సీసీ రోడ్డు,సీసీ డ్రైన్లు మంజూరు చేయడం జరిగింది.మంజూరు చేయించిన నిధుల ద్వారా జరుగు శిశుమందిర్ స్కూల్ ముందు సిసి రోడ్డు %డ% డ్రైన్ పనులను బృంగి ఆనంద్ కుమార్, మరియు చైర్మన్ సత్యం,కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మి చిన్న రాంరెడ్డి మొదలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి,షాహిద్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు,శానవాజ్ ఖాన్,సైదులు గౌడ్,రామకృష్ణ,సంతు యాదవ్,దున్న సురేష్,నవీన్, రవి,కాలనీవాసులు జంగయ్య,గణేష్,శేఖర్,శ్రీను, ఖాదర్,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటింటి సర్వే



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** మండల పరిధిలోని గాలి గూడ గ్రామంలో ఇంటింటి సర్వే చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొన్న సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు. ఎవరి సందేహాలు ఉంటే మండల సాధికారాలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ కుమారి, సెక్రెటరీ లోక్నాథ్, ఉప సర్పంచ్ చెన్నకేశవులు, చారి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

## ఎన్యూమారేటర్ సాయికుమార్



**నర్సాపూర్-నవభూమి:** సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని వచ్చే ఎన్యుమరేటర్ చౌరిగారి సాయి కుమార్ కోరారు.బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా మండలంలోని అప్పాజీ పల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే ను ప్రారంభించామన్నారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదన్నారు. అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా అయన కోరారు.ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తామన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించామని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలు నమోదు చేయనున్నట్టు తెలిపారు.

# కులగణనతో సామాజిక న్యాయానికి నాంది

## ■ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**మెదక్ ప్రతినిధి నవభూమి:** కాంగ్రెస్ ఎన్నికల మ్యానిపెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన కుల గణన సామాజిక న్యాయానికి నాంది అవుతుందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. బుదవారం కులగణన స్వాగతిద్దాం, సామాజిక న్యసయాన్ని సాధిద్దామని డిబిఎఫ్ అధ్వర్యంలో బుధవారం నాడు మెదక్ కేవల్ కిషన్ భవన్ లో కులగణన పై చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ కులగణన ను చెస్తానని హమి ఇచ్చిఎన్నికల హమిల కే పరిమితం కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కార్ణటకలో కులగణన ను నిర్వహించి హమిని నిలబెట్టుకున్నారన్నారు.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం సమగ్ర కుల గణనకు శ్రీ కారం చుట్టడం విప్లవాత్మక మైన చర్యలకు అడుగులు వేసి తద్వారా సామాజిక న్యాయ సాధనకు బాటలువెస్తున్నారన్నారు. కుల గణన సామాజిక,ఆర్ధిక ,రాజకీయ,విద్య ఉద్యోగ సమగ్ర కుటుంబ సర్వే లో ప్రతి ఒక్క రు భాగస్వామ్యం అయి తమ వివరాలను నమోదు చెసుకొవాలని పిలుపు నిచ్చారు.సమగ్ర సర్వే పై ప్రజల కు అవగహనకల్పించాలన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లో చేవెళ్ళ డిక్లరేషన్ పేరుతో ఎన్నికల హమిలో ఎస్సీ ఎస్టీ లకు ఇచ్చిన హమిలను నెరవేర్చె విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఆదేశించాలని కోరారు. ముఖ్యంగా అంబేద్కర్ ఆభయ హస్తం పేరుతో ప్రతికుటుంబానికి 12 లక్షల ఆర్ధిక సహాయ పధకం నేటికి ప్రారంభించ లేదన్నారు.ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పధకాలకు శ్రీకారం చుట్టలేదు.ఎస్సీ ల రిజర్వేషన్ 18 శాతం పెంచుతామనె హమిని నేర వెర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ ల పై కులదూషణఅత్యాచారాలు ఆరికట్టడంలో అలసత్వం కొనసాగుతున్నదన్నారు. బాధితులకు నష్టపరిహారం,పునరావాసం చెల్లింపు లో గత ప్రభుత్వం అనుసరించి న జాప్యాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని వివరించారు.

విదేశాలలో ఉన్నత విద్యకు ఆర్థిక మద్దతు అందించే అంబేద్కర్ విద్యానిధి పధకం అమలు నత్తనడక నడుస్తున్నదన్నారు.ఈ పథకానికి పెరుగుతున్న ఖర్చులకుఅనుగుణంగా 40 లక్షలు ప్రతి విద్యార్ధికి చెల్లించాలని, పెండింగ్ లో వున్న సహయాన్ని అందించాలని కొరారు.అదే విధంగా విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్స్ చెల్లించకపొవడంతో విద్యార్థులు పై చదువులకు వెళ్ళడానికి ప్రవెట్ కళశాలల యజమాన్యాలు సర్టిఫికేట్ లు ఇవ్వకపొవడంతో నానా అవస్థలపాలవుతున్నారన్నారు.దళితుల అభివృద్ధి సంక్షేమానికి మారుపేరైన కాంగ్రెస్ దళితుల అభివృద్ధి కి కట్టుబడి వుండాలని కొరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ మాట్లాడుతూ సర్వే పేరుతో ప్రజల వివరాలు సేకరించి సంక్షేమ పథకాలను కోత విధించ వద్దన్నారు. సర్వే ద్వారా కులాల వివరాలు బయటకు వస్తాయన్నారు.ఈ కార్యక్రమం లో సినియర్ దళిత నాయకులు రామస్వామి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ ,జాతీయ మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు కళ్ళూరి సంజివ్,మహజన సొషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మురళి మాదిగ,మాలల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మాల మైసయ్య, యంఆర్ పిఎస్ హవెలిఘనపూర్ మండల అధ్యక్షుడు సంజీవ్ వివిధ సంఘాల నాయకులు వినొద్ నాయక్,నీరుడి ఇసాక్,రాజన్న, గౌతోజిగూడ చంద్రం దితదితరులు పాల్గొన్నారు.అనంతరం

తొలి దళిత మహిళ సిపిఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ సిపిఎం పార్టీ చరిత్రలోనే తొలి దళిత మహిళ కార్యదర్శి గా ఎన్నికైన నర్సమ్మ కు దళిత బహుజన ఫ్రంట్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ■ వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి



**వాంకిడి నవంబర్ 06నవభూమి న్యూస్:** ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు వాంకిడి మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద వాంకిడి ఏఎస్సై పోషెట్టి ఆధ్వర్యంలో మండల ప్రజలకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ పోశెట్టి మాట్లాడుతూ.. మండల ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. తల్లిదండ్రులు జాగ్రత్త..మీ పిల్లల విషయంలో పోలీస్ డీపీతో ట్రాప్ ఇటీవల సైబర్ నేరగాళ్లు పోలీసులు డీపీ వాడుకుని ఫోన్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఉపాధి కోసం, చదువు కోసం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన యువకులు,విద్యార్థులు ఇలానే ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న యువకులు,విద్యార్థులు లక్ష్యంగా చేసుకుని కేటుగాళ్లు ఈ దారుణాలకు పాల్పడుతున్నారు. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో మీ పిల్లలు పట్టుబడ్డారని తల్లిదండ్రులకు ఫోన్ కాల్స్ చేసి..ట్రాప్ చేస్తున్నారు. మీ పిల్లలను విడిచి పెట్టాలంటే తాము చెప్పినంత డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. ఇలా సైబర్ కేటుగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు తెలిపారు.పోలీసుల పేరుతో ఫోన్ చేసి బెదిరిస్తే.. భయపడవద్దని, అలానే వారికి స్పందించవద్దని తెలిపారు. ఇలానే అనేక మార్గాల్లో చదువుకున్న వారిని సైతం సైబర్ కేటుగాళ్లు మోసం చేస్తున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న.. మన అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. ఇటీవల బ్యాంకుల నుంచి కాల్స్ అంటూ కూడా కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు.

**యువత అలెర్ట్ గా ఉండాలి.. సోషల్ మీడియాలో షేర్ మార్కెట్, ట్రేడింగ్ మోసం**

ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా టాటా, రిలయన్స్, ఆదానీ కంపెనీల్లో షేర్లు కొనుగోలు చేసి.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందండి’ అనే ఫేస్‌బుక్, ఇన్‌స్టా, పోస్ట్‌లతో ప్రజలకు సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. కేవలం గంటల వ్యవధిలోనే రూ.లక్షలు సంపాదించవచ్చంటూ ముగ్గులోకి దింపుతున్నారు. దీని కోసం డీమ్యాట్ అకౌంట్ అవసరం లేదని, పెద్దపెద్ద కంపెనీల్లో షేర్లు కొంటే నిత్యం ఆదాయం వస్తుందని, ఇంట్లో కూర్చునే లక్షలు సంపాదించవచ్చంటూ నమ్మిస్తున్నారు.తమ వలలోకి వచ్చిన వారిని నేరగాళ్లు స్వతహాగా ప్రోగ్రామింగ్ చేసుకున్న వ్యాలెట్‌లోకి తీసుకెళ్తున్నారు. నగదు వ్యాలెట్‌లో కనిపిస్తుందని చెబుతున్నారు. అయితే షేర్లు కొనుగోలు నిమిత్తం చెల్లించే నగదు వ్యాలెట్‌లో కాకుండా వారి యుపీఐ యాప్(ఫోన్ పే, గూగుపే, పేటీఎం)లకు బదిలీ చేయమని సూచిస్తున్నారు నగదు చెల్లించిన కొద్ది నిమిషాల్లోనే వ్యాలెట్‌లో నగదు పెంచేస్తున్నారు. అయితే వ్యాలెట్‌లో నగదు విత్‌డ్రా చేసుకోవాలంటే మరి కొంత డిపాజిట్ చేయాలని ఒకసారి, సెక్యూరిటీ కోసం కొంత చెల్లించాలని మరో సారి, కమీషన్ చెల్లించాలని, వ్యాలెట్‌లో టెక్నాలజీ సమస్య వచ్చిందని.. సమస్య పరిష్కారం కోసం కొంత చెల్లించాలని, మీ ఐటీ రిటర్న్లు సరిగ్గా లేవని, ఇన్‌కం ట్యాక్స్ పడుతుందని, టీడీఎస్ కట్ అవుతుందని.. ఈ సమస్యలు పరిష్కరించాలంటే కొంత చెల్లించాలని చెబుతూ నగదు లాగేస్తున్నారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ నంబర్ కు డయల్ చేయాలన్నారు.



# శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నేత







**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలో బుధవారం జరిగిన పలు వివాహ, గృహప్రవేశ మరియు ఇతర శుభకార్యాలకి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ సేవలను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సూచన



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల అత్యవసర ప్రభుత్వ సహాయం కోసం మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్, ఎల్ ఓ సీ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కావున నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు

# సహజ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**ఏనుకూరు, నవభూమి, నవంబర్ 6:** హైదరాబాద్ కు చెందిన సహజ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని మండలఅధికారులు కొనియాడారు.మండల పరిధిలోని బురదరాబాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు బుధవారం ఫౌండేషన్ వారు పంపిణీ చేసిన బ్యాగులు అందజేశారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత సహజ ఫౌండేషన్ హైదరాబాద్ వారిని సంప్రదించడంతో వారు వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యులు ఎంతమంది పిల్లలు ఉన్నారు అని అడగగా 60 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. దీంతోఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలని హైదరాబాద్ వచ్చి తీసుకువెళ్లండి అని అన్నట్లు తెలిపారు. 60 మంది విద్యార్థులకు బ్యాగులను ఎండిఓ రమేష్, ఎస్సై రఫీ, ఎంఈఓ శ్రీనివాస్ చేత మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, చదువుకొని ప్రయోజకులుగా ఎదగాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు చొరవ తీసుకొని విద్యార్థులకు బ్యాగులు సహజ ఫౌండేషన్ ద్వారా అందించడం అభినందనీయమన్నారు.

# సంస్కారం లేని విద్య నిరార్థకం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య పదవి స్వీకారం
- స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయ పాత్ర కీలకం





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఈ సంస్కారం లేని విద్య నిరర్థకమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య పదవి బాధ్యతల చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం లో చైర్మన్ పదవి బాధ్యతల స్వీకారం అనంతరం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పీఎస్ఆర్ గార్డెన్ లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో నేను, నాది, నా కుటుంబం, నా సంపాదన అనే భావం ఉంటున్నదని ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో ప్రజలలో మనం అనే భావన ఉండేదని మనం అనే భావన ఏకతకు బాటలు వేస్తుందన్నారు. పిల్లలకు విద్యతో పాటు సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలన్నారు .సంస్కారం లేని విద్య నిరర్థకం అన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు ఏది మంచి ఏది చెడు అని తెలుసుకునే వివేకం అందించేది పుస్తకాలు మాత్రమేనని అన్నారు. మన దేశ స్వతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాలు కీలకంగా పనిచేశాయన్నారు. గ్రంథాలయాల ద్వారా చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారు అన్నారు. ప్రతి వ్యక్తిలో ప్రశ్నించే తత్వం ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం పెరిగితే విప్లవాలు వస్తాయన్నారు .అదే ప్రశ్నించే తత్వం పెరిగితే ప్రజాస్వామ్యం పరిడ విల్లుతుందన్నారు. దీంతో దేశం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందన్నారు. నేడు ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ లకు బానిసలు అవుతూ పుస్తకాలకు దూరమవుతున్నారన్నారు. పత్రికల్లో వచ్చే ప్రాధాన్యమైన వార్తలు సంపాదకీయం చదవడం లేదని వాట్సప్ చూస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి జీవన విధానాన్ని పుస్తకాలు మారుస్తాయని ఆ తర్వాత కుటుంబమే మారుస్తుందని తెలిపారు. మహనీయులంతా పుస్తకాలతో గడిపి సమాజానికి మార్గదర్శకులుగా మారారన్నారు. రాజకీయాలంటే ఎన్నికలు ఓట్లు కొనుగోలు పదవులు కాదని భవిష్యత్తు గురించి ఆలోచన ఉండాలని సమాజానికి సేవ చేయాలనే తపన ఉండాలన్నారు. సి ఆర్ ఎఫ్ నిధులతో గ్రంథాలయాలకు పుస్తకాలు తెప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత ఉందని గత పది సంవత్సరాల నుండి గ్రంథాలయ సెస్ సెస్ ప్రభుత్వం నుండి రావడం లేదన్నారు. సిబ్బంది నియామకాలు లేక గ్రంథాలయాల నిర్వాహనకు ఇబ్బంది ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రంథాలయాల లో సమూల మార్పులు తీసుకొచ్చి రాబోయే రెండేళ్లలో జ్ఞాన సమాజాన్ని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన ఎలక్ట్రిక్ వైర్ల దొంగలు

- రూ.12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు, ఒక బైక్ స్వాధీనం
- షాద్‌నగర్ ఏసీపీ సి.హెచ్.రంగస్వామి వెల్లడి
- షాద్‌నగర్‌లో పోలీసుల మీడియా సమావేశం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాల లోని సైబరాబాద్, రాచకొండ, మహబూబ్ నగర్ ప్రాంతాల పోలీసుల పరిధిలో రియల్ వెంచర్లలో ఉన్న అల్యూమినియం వైర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర ఇనుప సామాగ్రిని అత్యంత చాకచక్యంగా దొంగిలించి వాటిని వాహనాల ద్వారా తరలించి సొమ్ము చేసుకునే దొంగల ముఠాను రంగారెడ్డి జిల్లా షాద్ గర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సి. హెచ్. రంగస్వామి మీడియా సమావేశంలో ఈ చోరీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం...

రంగారెడ్డి జిల్లా పాల్మాకులకు చెందిన కట్టా శ్రీనివాస్ (37), అతని బంధువు, పెద్ద తుప్పకు చెందిన కాకునూరి శ్రీకాంత్ (32), మహేశ్వరం మండలం నల్లచెరువు తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ రాజు (35), ఉత్తర ప్రదేశ్ కు చెందిన వలస కార్మికుడు దిలావర్ (23) నలుగురు ఒక ముఠాగా ఏర్పడి వెంచర్లలో ఉన్న విద్యుత్ వైర్లు, ఇనుప సామాగ్రిని దొంగిలించి, వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఈ నలుగురిని అనుమానాస్పద స్థితిలో స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. వీరి వద్ద రూ. 12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు, నాలుగు సెల్ఫోన్లు, ఒక హీరో హొండా ఫ్యాషన్ బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ నలుగురిపై సైబరాబాద్, మహబూబ్ నగర్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో గత ఏడాదిన్నర కాలంగా 17 కేసులు నమోదైనట్లు ఏసీపీ రంగస్వామి వెల్లడించారు. షాద్ నగర్, తలకొండపల్లి, కడ్తాల్, నందిగామ, శంషాబాద్, జడ్చర్ల టౌన్, మహేశ్వరం, కందుకూరు, మంచాల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఆయా పోలీస్ స్టేషన్లలో మొత్తం 17 కేసులు ఈ నలుగురిపై ఉన్నట్లు వివరించారు. నిరంతరం చోరీలకు పాల్పడుతున్న ఈ నలుగురిపై పీడీ యాక్టు పెట్టే విధంగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేయనున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల్లో ప్రధాన ముద్దాయి కట్ట శ్రీనివాస్ మొదట వెంచర్లలో రిక్కీ నిర్వహిస్తాడని, ఆ తర్వాత అతని బంధువు కాకునూరి శ్రీకాంత్, బానోత్ రాజులకు మినీ ట్రక్కులు ఉండడంతో వాటిని ఉపయోగించి వెంచర్లలో దిలావర్ ద్వారా వైర్లను కత్తిరించి వాటిని నలుగురు తరలించి సొమ్ము చేసుకుంటారని తెలిపారు. తరచూ జరుగుతున్న ఈ సంఘటనలపై ఫిర్యాదులు అందడంతో సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్, షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో శంషాబాద్ సీసీఎస్ సీఐ పవన్ బృందం. ఎస్ఐ అవినాశ్, కానిస్టేబుళ్లు మహేందర్ కుమార్, నవీన్, సంజీవ, షాద్ నగర్ సీఐ పి. విజయ్ కుమార్, డి వెంకటేశ్వర్లు. క్రైమ్ బృందం కేసు విచారణాధికారి ఎస్వీ శరత్ కుమార్, కానిస్టేబుళ్లు మోహన్ కర్ణాకర్, జాకీర్, రాజు, రఫీలు కేసు చేధనలో పాల్గొన్నట్లు ఏసీపీ తెలిపారు. వీరికి కమిషర్ అవినాశ్ మహంతి ద్వారా రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# ఎల్లికల్ గ్రామంలో 400 ఏళ్ల నాటి సూక్ష్మ ఆంజనేయ విగ్రహం

## పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి







**కల్వకుర్తి, నవంబర్ 6:** మండల కేంద్రమైన కల్వకుర్తికి 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్లికలు గ్రామంలోని శివాలయంలో 400 ఏళ్ల నాటి అరుదైన అతి చిన్న ఆంజనేయ స్వామి విగ్రహం ఉందని పురావస్తు పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా,సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు ఆయన బుధవారం రోజు గ్రామ శివారులోని శిథిల శివాలయాన్ని,అందులో ఉన్న భిన్నమైన మూడు నంది విగ్రహాలను,కప్పు రాలి పగిలిపోయిన మండపం,నిధుల వేటగాళ్ల గడ్డపారులకు బలైన గర్భాలయం ను పరిశీలించారు. చుట్టూ ప్రాకారంతో ఉన్న శిథిల శివాలయాలను పదిలపరిచి,నంది శిల్పాలను గ్రామంలో పీఠాలపై నిలబెట్టి కాపాడుకోవాలని శివ నాగిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలోని శివాలయం ధ్వజస్తంభం పీఠం పైన 6 అంగుళాల ఎత్తు నాలుగు అంగుళాల వెడల్పు రెండు అంగుళాల మందంగల సున్నపురాతితో చెక్కిన సూక్ష్మ ఆంజనేయ విగ్రహం, అదే కొలతలతో గణేష్ విగ్రహం ఉన్నాయని, విజయనగర కాలానికి చెందిన 400 ఏళ్ల నాటి చారిత్రక ప్రాధాన్యత గల ఈ అరుదైన చిన్న శిల్పాలను కాపాడుకొని, భావితరాలకు అందించాలని శివనాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల ముత్యాల రెడ్డి, బడే సాయికిరణ్ రెడ్డి పాల్గొన్నారు అని ఆయన చెప్పారు.

# దాతృత్వాన్ని చాటుకున్న ముచ్చర్ల జనార్ధనుడు

## బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి




**కల్వకుర్తి. ఊర్కొండ, నవంబర్ 06,(నవభూమి ప్రతినిధి):-** మానవసేవే మాధవ సేవ అని నమ్మి ఊర్కొండ మండలం వివిధ గ్రామ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నారు. నిస్వార్థ ప్రజా సేవకుడు బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాదారం గ్రామంలో అల్లాడి పెద్ద జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కబడ్డీ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని కోరుకుంటూ
వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ”5000 రూపాయలు ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే సిపిఎం జిల్లా మూడవ బహిరంగ సభను జయప్రదం చేయండి

## ■ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్




**వీపనగండ్ల నవంబర్ 7 నవభూమి** సిపిఎం వీపనగండ్ల మండల సమావేశం పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ,,, సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10,11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పదో తేదీన బహిరంగ సభకుసిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే హాజరవుతారు. అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్ హాజరైతునట్లు వారు తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని. కృష్ణానది తీరాన ఉన్న లిఫ్టులను పునరుద్ధరించాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, జూరాల చివరి ఆయకట్టు చిన్నంబాయి మండలానికి సాగులూరి అందించాలని వారు డిమాండ్ చేశారు. సింగోటం- గోపాల్ దిన్నె లింకు కెనాల్ భూ నిర్వాసితులను ఆదుకోవాలని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పింఛన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో రైతులు, కూలీలు, కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎం నాగిరెడ్డి, బాలస్వామి,మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల నాయకులు మహబూబ్ పాషా,ఆర్ మౌలాలి సర్పంచ్,రవి ప్రసాద్, సిహెచ్ వెంకటయ్య, జక్కుల. ఆశన్న, వి కృష్ణయ్య,బాల గౌడ్,ఖాజా హుస్సేన్, నిరంజన్, లక్ష్మణ్, ఆది,రాముడు,నరసింహ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు..!

## ■ కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్





**కురవి నవంబర్ 6 నవభూమి:** కందగిరి లక్ష్మి నరసింహ స్వామీ జాతర ఈ నెల 15 న జరగనున్నందున జాతర ఏర్పాట్ల పనులను అధికారులతో కలిసి పరిశీలించారు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుందని కందికోండ జాతర లో భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని అధికారులను కోరారు. గుట్టకు వెళ్ళే రహదారి వెంట దుమ్ము లేవకుండా జాతర రోజు ట్యాంకర్ల తో నీటిని రోడ్డు పై కొట్టాలని కోరారు.. అదే విధంగా భక్తుల సౌకర్యార్థం 2 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ ను కోరారు.. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్. పంచాయత్ రాజ్ ఎఇ శ్రీనివాస్. ఐటిడిఎ ఎఇ. కందికోండ పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్ గౌడ్.. సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు. కురవి మండల యూత్ నాయకులు దయ్యాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్




**వికారాబాద్ నవంబర్ 6 నవభూమి జిల్లా ప్రతినిధి-** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో ఉందని లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి స్థానిక అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని చైర్ పర్సన్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ. పత్తి పంటలో 8 శాతం తేమ ఉంటే ప్రభుత్వం రూ.7521 మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఎర్రవల్లి జాఫర్, సర్వరాజ్, ఎన్నెపల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ సెక్రెటరీ ముక్రమ్, మార్కెట్ సూపర్వైజర్ సాయి, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**(రామకృష్ణాపూర్ నవంబర్ 06 నవభూమి)** పట్టణ నివాసి అయిన చేతి శ్యామ్,శైలజ దంపతుల కుమారుడు దుర్గ వరుణ్ (3)వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు పెద్ద సాంబార్ పాత్రలో పడగా, ఒళ్లంతా తీవ్ర గాయాలు అయ్యాయి. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్య ఖర్చులకోసం ప్రతిరోజు సుమారుగా 20 నుంచి 30 వేల రూపాయలు ఖర్చవుతుంది. విషయం తెలుసుకున్న రాక్ బెల్ట్ టీచర్స్ చేతి శ్యామ్ కుటుంబానికి 16,000 వేల రూపాయల ఆర్థిక సహాయం హాజీపూర్ మండల ఎంఈఓ విద్యాధికారి పి తిరుపతి రెడ్డి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వారికీ సహాయం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో షాబీర్,కె శ్రీనివాస్, కోటేశ్వర్,బి భూమేష్ పాల్గొన్నారు.

# సిపిఎం వనపర్తి జిల్లా మహాసభల ప్రాంగణాన్ని పరిశీలించిన సిపిఎం జిల్లా మండల నాయకులు



**వీపనగండ్ల నవంబర్ 7 నవభూమి** ఈనెల 10,11 వ తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో జరిగే వనపర్తి జిల్లా సిపిఎం మూడవ మహాసభ ప్రాంగణ స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్,సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, జిల్లాలో ఆయా మండలంలో భారీగా కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగిరెడ్డి ,సిపిఎం మండల నాయకులు మాజీ సర్పంచ్ మౌలాలి, ఉప సర్పంచ్ సిహెచ్ వెంకటయ్య, రవి,ఖాజా,ఆది, లక్ష్మణ్ రాములు నవీన్ తదితరులు ఉన్నారు

# మందమర్రిలో పర్యటించిన ఎమ్మెల్యే

**మందమర్రి నవంబర్ 06 నవభూమి:** చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బుధవారం మందమర్రి పట్టణంలో పర్యటించారు.స్థానిక 6,7,10వార్డుల లో నార్లపూర్,ఊరు రామకృష్ణాపూర్,3 వ జోన్, దొరల బంగ్లా ఏరియాలో మార్నింగ్ వాక్ లో తిరుగుతూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సంబదిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు.అనంతరం అసంపూర్తిగా ఉన్న లెదర్ పార్కు ను పరిశీలించి, లెదర్ పార్క్ మీదుగా సోలార్ ప్లాంట్ కు వెళ్లేందుకు తీసిన దారిని ఎమ్మెల్యే పరిశీలించారు.సింగరేణి లెదర్ పార్కు భూములను ఆక్రమించుకుంటున్నారని దళిత సంఘాలు ఎమ్మెల్యే కు తెలుపగా, వారు సింగరేణి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.



# పేద కుటుంబానికి నిత్యవసరాల పంపిణీ

- స్పందించిన ఇన్స్టాగ్రామ్ రఘు
- హిమబిందు రెడ్డి సహకారంతో పేదలకు నిత్యవసరాల అందజేత
- పదికాలాల పాటు చల్లగ ఉండాలి హిమబిందు, రఘు
- దాతలను ఆశీర్వదించిన గ్రామస్తులు



**కురవి నవంబర్ 6 నవభూమి:** పది కలాలపాటు చల్లగా ఉండాలని దాత హిమబిందు తో పాటు గంగరబోయిన రఘును గ్రామస్తులు ఆశీర్వదించారు, బచ్చలకూర వెంకన్న కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఇన్స్టాగ్రామ్ రఘుకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కాలంలో తీవ్ర పేదరికంలో మగ్గుతున్న వెంకన్న దీనస్థితిని తెలుసుకున్న ఇన్స్టాగ్రామ్ రఘు హైదరాబాద్ పట్టణంలో ఉన్న హిమబిందు రెడ్డి సహకారంతో వారికి సహాయం అందించామని బుధవారం తెలిపారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న వెంకన్న గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని పేదరికంలో మగ్గుతున్న వెంకన్న పరిస్థితిని చూసి ఆయన భార్య సైతం వదిలేసి వెళ్లిపోయిందని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడని రఘు తెలిపాడు. ఇద్దరు కుమార్తెలుండగా పెద్దమ్మాయికి వివాహం జరిపించగా చిన్న కుమార్తెకు సైతం దాతల సహకారంతో గ్రామస్తులు వివాహం చేశారని ఇక వెంకన్న జీవితం దినదిన గండంగా మారిపోయిందని బాధిత కుటుంబ పరిస్థితులను హిమబిందు తక్షణమే స్పందించి రెండు నెలల సరిపడ నిత్యవసర సరుకులను అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు సంతోష్ బండారు కార్తీక్ కటుకూరి యాకయ్య మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే







**ఆసిఫాబాద్ నవంబర్ 6, నవభూమి న్యూస్ :** జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి క్షేమంగా ఉందని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని, 3 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత విద్యార్థుల కుటుంబ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# 8న ఇల్లెందు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

- సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్



**టేకులపల్లి నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ఎంఆర్పీ రేట్ల కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని, ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐకు గత నెల 24న ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదు చేసినప్పటికీ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న సిండికేట్ వ్యవస్థ, బెల్టు షాపులు యధావిధిగా అలానే కొనసాగుతూనే ఉన్నాయి. వారిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం వలన సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్టు ఆయన చెప్పారు. ముట్టడి కార్యక్రమానికి సేవాలాల్ సేన నాయకులు, నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఇల్లందు పట్టణంతో పాటు టేకులపల్లి, గుండాల, పలు మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని, లైసెన్స్ షాపులకు అనేక ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ, ఆ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, ధనార్జనే ధ్యేయంగా ఇల్లందు, ఇతర మండల కేంద్రాల్లో ప్రత్యేక గోడౌన్ లను ఏర్పాటు చేసి, వైన్ షాపుల్లో అమ్మవలసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. సిండికేట్, బెల్ట్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై, ఒక్కొక్క క్వార్టర్, బీరు బాటిళ్ళపై సుమారు 50 నుండి 60 రూపాయలు అదనంగా మద్యం ప్రియులపై భారం మోపుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన, ఆదివాసి, దళిత, కూలి, కార్మిక తదితర వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుంది. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయని, ఇక్కడ 1/70 యాక్టు, పిసా చట్టాలు అవ

## తేమ శాతం పరిశీలించాకే ధాన్యం తూకం వేయాలి

### సివిల్ సప్లై డిఎం హరికృష్ణ



**నర్సాపూర్ నవభూమి:** రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని తేమశాతం పరిశీలించాకే తూకం వేయాలని సివిల్ సప్లై డిఎం హరికృష్ణ వెల్లడించారు. బుధవారం నాడు మండల కేంద్రమైన కౌల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాచర్ మిషన్ ద్వారా ధాన్యం తేమశాతం పరిశీలించాకే ధాన్యం తూకం వేయాలన్నారు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు సరియైన సౌకర్యాలు కల్పించాలన్నారు రైతులు ఆరబెడుతున్న వరి ధాన్యం వరస క్రమంలో కొనుగోలు చేయాలన్నారు రహదారులపై ధాన్యం ఆరబెట్టకుండా చూసుకోవాలని సూచించారు ఆయన వెంట డి ఎస్ ఓ సురేష్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగూర్ మనోహర్, డైరెక్టర్లు పి. అశోక్ గౌడ్, చింతల యాదగిరి, లంబాడి శ్రీనివాస్, వెంకట నర్సింహులు, సీఈఓ కృష్ణ, సిబ్బంది నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10,000 రూపాయల ఆర్థిక సాయం



**కల్వకుర్తి,నవంబర్ 06,(నవభూమి ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మరణించిన అశోక్, ఎక్వాయి పల్లి గ్రామపంచాయితీలో ఏదుల అలివేలు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతదేహాలకు నివాళులర్పించారు. తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్ %ూఎెఎ% డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు చందోజి,బిక్షపతి, వెంకటేష్,లక్ష్మణ్,సుమన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లిలో జాగిలంతో గంజాయి సోదాలు

**టేకులపల్లి నవంబర్ 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం ఎస్పి ఉత్తర్వుల ప్రకారం టేకులపల్లి మండలంలో మాదక ద్రవ్యాలను గుర్తించే పోలీస్ జాగిలంతో, టేకులపల్లిలోని పాత గంజాయి నేరస్తులు, అనుమానితుల ఇళ్లల్లో, నిర్మానుష్య ప్రదేశాల్లో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ పోగుల సురేష్, జాగిలం హ్యాండ్లర్ వెంకటేష్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ వారి తనిఖీలతో పాటు స్థానికులు కూడా ముందుకు వచ్చి గంజాయి వంటి డ్రగ్స్ సమాచారాన్ని పోలీస్ కి అందిస్తే మరింత త్వరగా మత్తు రహిత సమాజాన్ని చేరుకోగలమని, అదేవిధంగా గంజాయి అమ్మి డబ్బు సంపాదించాలని చూసినా, గంజాయి సేవించినా కూడా కఠినమైన శిక్షలు ఉన్నాయని టేకులపల్లి సీఐ తెలిపారు.

# బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ ప్రజల ఇంటి

- అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పనిచేస్తాం
- ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది
- రానున్న రోజుల్లో మనదే అధికారం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ భేరి మోగిస్తాం
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లి
- చౌదరిగూడలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన అంజయ్య యాదవ్.. పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మండల నాయకులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంతోపాటు, దేశాన్ని తమ వైపు తిప్పుకునే విధంగా ప్రజారంజక పాలన అందించిన బీఆర్ఎస్ పార్టీ పక్షాన్నే తెలంగాణ ప్రజలు ఉంటారని, తెలంగాణ ప్రజలు తమ సొంత ఇంటి పార్టీగా బీఆర్ఎస్ ను ఆదరిస్తారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం చౌదరిగూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు హఫీజ్, మండల నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని ప్రజల పక్షాన పని చేసామని, ఆ సంఘటనలను ప్రజలు కానీ, పార్టీ కార్యకర్తలు కానీ మర్చిపోలేదని గుర్తు చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని విషయాన్ని పార్టీ క్యాడర్ గుర్తుంచుకోవాలని, కచ్చితంగా మంచి రోజులు వస్తాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీలన్ని అబద్ధాలు అనే విషయం ఇప్పటికే ప్రజలకు అర్థమైందని, ఆ పార్టీని, ఆ ప్రభుత్వాన్ని మరోమారు నమ్మే స్థితిలో ప్రజలు లేరని విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రహించాలని కోరారు. మనం అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత మనపై ఉందని, అందుకు పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ కార్యకర్తలకు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని, సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన పని చేసే సమయంలో ఎవరికి భయపడవలసిన అవసరం లేదని, ప్రజలు మన వెంటనే ఉంటే మన విజయాన్ని ఎవ్వరు ఆపలేరని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తుందని, అందుకు ఇప్పటినుంచి ప్రతి కార్యకర్త, నాయకుడు ఆ దిశగా పనిచేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తూ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి కార్యకర్త స్పందించి, వారి అండగా నిలవాలని కోరారు. చౌదరిగూడ మండల పార్టీ కార్యాలయానికి కేంద్రంగా చేసుకొని, పార్టీ సేవలను, కార్యక్రమాలను మరింత విస్తృతపరచాలని చెప్పారు. నూతన కార్యాలయం ఏర్పాటు కావడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసమానతలను అరికట్టడానికే సమగ్ర సర్వే

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జనాభా ప్రతిపాదికన అందరికీ సమాన హక్కు
- లింగారెడ్డి గూడలో ఇంటింటి సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యేకు మంగళ హారతి పట్టిన మహిళలు - ఘన స్వాగతం
- హాజరైన జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి
- సమగ్ర సర్వేలో పాల్గొన్న ప్రత్యేక అధికారి,
- ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఎంఈఓలు హాజరు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** సమాజంలో మనుషుల మధ్య అసమానతలను తొలగించి అందరికీ సమానంగా సామాజిక రాజకీయ ఆర్థిక విద్య ఉపాధి లక్ష్యంగా కుల గణన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన కులగనన సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి, మండల ఎంపీడీవో, విద్యాశాఖ, ఎమ్మార్వో తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే తదితర అధికారులను స్థానిక మహిళలు మంగళహారతులతో ఘనంగా వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, గ్రామ యువనేత లింగారెడ్డిగూడెం అశోక్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని కులగనన చేపట్టిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిడ్డ అయినప్పటికీ సమాజంలో అన్ని కులాలకు అవకాశాలు అన్ని విధాల అందాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున కులగలను కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. స్వాతంత్రం సిద్ధించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా గ్రామాల్లో కుల వివక్ష ఇతర విషయాల్లో అసమానతలు పెచ్చు మీరిపోయాయని అన్నారు. కులాలపరంగా అతి తక్కువ జనాభా ఉన్నవారు కూడా రాజకీయంగా ఆర్థికంగా మెజార్టీ ఉన్న అన్ని కులాలను శాసిస్తున్నారని పేర్కొన్నారు. 119 కులాల్లో కేవలం అతి స్వల్పంగా ఉన్న కులాలు మనను పాలించడం దౌర్భాగ్యం అని అన్నారు. అందుకే ఎంతో సాహసోపేతమైన నిర్ణయం ద్వారా కులగనన జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**ఇద్దరికీ ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చారు.**

లింగారెడ్డి గూడా గ్రామం ఇద్దరికీ ఎమ్మెల్యేలుగా అయ్యే అవకాశం నియోజకవర్గ ప్రజలు కల్పించారని ఎమ్మెల్యే శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ ఇద్దరు రాజకీయంగా వారి పరిస్థితి ఎలా ఉందో నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసని అన్నారు. ఆయన తర్వాత అయిన ఎమ్మెల్యేల ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో గమనించాలని అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి మంచివారికి అవకాశాలు అన్ని విధాల రాకపోవడానికి కారణాలు ఆర్థిక అసమానతలేనని ఎమ్మెల్యే సంచన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ఆర్థిక ఇతర విషయాల్లో అందరూ ఎందుకు సమానం కాలేకపోతున్నారని దీనిపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

**సరైన ప్రణాళిక అవసరం - జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చట్టబద్ధంగా కులగనన కార్యక్రమాన్ని చేపట్టిందని దీనికి సరైన ప్రణాళిక కూడా ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా సీఈవో కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కుటుంబాల పరంగా అన్ని విషయాలను సేకరిస్తారని ప్రజలు ఏదీ దాచుకోకుండా అన్ని విషయాలు వివరించాలని కోరారు. 78 ప్రశ్నావళి ఉంటుందని వాటికి సంబంధించి అన్ని వివరాలు అందులో పొందుపరచాలని కోరారు. సమగ్ర సర్వేపై అపోహలు ఉండకూడదని పేర్కొన్నారు. అపోహల వల్ల వాస్తవిక విషయాలు దాచిపెడితే భవిష్యత్తులో ఆ కుటుంబానికి రావలసిన సంక్షేమ అభివృద్ధి పలాలు రాకుండా నిలిచిపోతాయని అందుకే ఉన్న విషయాలు ఉన్నట్టు వివరించాలని కోరారు.

# శివ మారుతి ఆలయంలో అయ్యప్ప మాలధారణ



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో శ్రీశ్రీశ్రీ గిరీష్ సతీషన్ నాయర్ గురు స్వామి గారి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో స్వామి భక్తులు మాల ధారణ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్త బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ఆలయ ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్ స్వామి గారు, గొల్ల రామరాజ్ యాదవ్ స్వామి, బాల్ రెడ్డి గురు స్వామి, పలపట్ల సతీష్ స్వామి, సిద్ధల శ్రీనాథ్ కురువ, పొగాకు సురేష్ స్వామి, సంగమేశ్వర స్వామి,మణి స్వామి, అరుణ్ స్వామి, చెలకల హరి స్వామి,రమణ స్వామి, ప్రవీణ్ స్వామి, నిరంజన్ స్వామి, ఆలయ అర్చకులు రవి శర్మ సంతోష్ సునీల్ మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు టిపిజెఏసి జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్‌పై అక్రమ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్నా ఇథనాల్ కంపెనీ వ్యతిరేకంగా పోరాడుతున్నా ప్రజలకు అండగా నిలిచిన ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ ను విధులనుండి సస్పెండ్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తూము తెలంగాణ పీపుల్స్ జేఏసీ షాద్ నగర్ కమిటీ.ఈ సందర్భంగా టిపిజెఏసి షాద్ నగర్ కన్వీనర్ టి. జి శ్రీనివాస్ , కో కన్వీనర్స్ అర్జునప్ప రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు అండగా ఉన్న ఉపాధ్యాయున్నీ సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యవసాయానికి రైతులకు, పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న నిర్మల్ జిల్లా ప్రజలు న్యాయ సమ్మతమైన ఉద్యమాన్ని బలపరిచాడన్న సాకుతో ఉద్యోగం నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కూడా ఉపాధ్యాయుని బాధ్యతని ప్రభుత్వం గ్రహించాలి ప్రజలకు అండగా ఉంటూ రైతులకు జరిగే నష్టాన్ని వివరించినందుకు ఆయనను అక్రమంగా సస్పెండ్ చేశారు . వెంటనే వారిని ఉద్యోగం లోకి తీసుకోవాలని లేనిచో ఆందోళన చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిజెఏసి నాయకులు పాల్గొన్నారు

# టీటీడీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న షాద్ నగర్ ప్రముఖ సీనియర్ న్యాయవాది మోముల బసప్ప

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మనుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప, సువర్ణ భూమి ఎండి బొల్లినేని శ్రీధర్.. వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిడ్డగా తిరగబడ్డా ఎమ్మెల్యే అయ్యా..!

- 0.5 శాతం ఉన్నోళ్లు మనల్ని పాలించడం దౌర్భాగ్యం
- ఏడు శాతం ఉన్నోళ్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏలారు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు
- రాహుల్, రేవంత్ రెడ్డిలు దమ్ము ధైర్యం ఉన్నోళ్లు
- కుల గణన చేయడం మాకు తప్ప.. ఎవరికి సాధ్యం కాలే..
- షాద్ నగర్ పట్టణ కేంద్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభం
- ఫరూఖ్ నగర్‌లో కుటుంబ సర్వే స్వయంగా చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఏడు శాతం ఉన్నోళ్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఏక చత్రాధిపత్యంతో ఏళ్ల తరబడి ఏలారు.. 0.5 శాతం ఉన్నోళ్లు పదేళ్లపాటు తెలంగాణను పాలించడం దౌర్భాగ్యం, సిగ్గుచేటని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబడిన సమగ్ర కుటుంబ, ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పట్టణంలోని ఫరూక్ నగర్ లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న, స్థానిక మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్లు శ్రావణి, పిల్లి శారదల సమక్షంలో ఓ మూడు ఇళ్ల వద్ద స్వయంగా ఎమ్మెల్యే సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా షాది ఖానా ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రారంభ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని కులగణన సమగ్ర ఇంటింటి సర్వే చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. గత ఎన్నికల్లో తమ జాతీయ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చి కులగనన సర్వేతో సామాజిక సమన్యాయం జరిగే విధంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ సర్కార్ లో రేవంత్ రెడ్డి అగ్రకుల బిడ్డ అయినప్పటికీ ఎంతో సాహసోపేతంగా బీసీలకు న్యాయం జరగాలన్న దృక్పథంతో కులగండన సర్వేకు ముందుకు రావడం హర్షనీయమని అభినందించారు. కులగనన సమగ్ర సర్వే జరిగితే సామాజిక రాజకీయ ఆర్థిక విద్య ఉపాధి రంగాల్లో ఎంతో న్యాయం జరుగుతుందని వివరించారు.

**కుల వివక్షత బాధాకరం–** స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు అవుతున్న ఇంకా కుల వివక్ష గ్రామాల్లో పట్టణాల్లో కొనసాగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విచారం వ్యక్తం చేశారు. కులాల మధ్య అసమానతలు ఉన్నాయని, ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా పెద్ద తేడా కూడా ఉందని అన్నారు. ఏడు శాతం ఉన్న వర్గాలు ఏళ్ల తరబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఇంకా దేశాన్ని పాలించారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా పదేళ్లపాటు 0.5 శాతం ఉన్న వారు కూడా పాలించడం దౌర్భాగ్యం సిగ్గుచేటని విమర్శించారు. బీసీల్లో ఐక్యత లేకపోవడం రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగకపోవడం అనేక అంశాలతో వెనుకబడిపోయారని, అందుకే నేడు కాంగ్రెస్ సర్కార్ రాహుల్ గాంధీ నేతృత్వంలో సమగ్ర కులగనన జరుగుతోందని వివరించారు.

**బీసీ బిడ్డనై గర్జించా.. ఎమ్మెల్యే అయ్యా** షాద్ నగర్ అసెంబ్లీ స్థానం జనరల్ అని ఈ స్థానంలో ఒక బీసీ వెనుకబడిన కులాలకు చెందిన తాను గర్జించి కొట్లాడి ఎమ్మెల్యే పదవిని చేజిక్కించుకున్నాను అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా ఎంతో పోరాడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఎంతోమంది రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్య ఉద్యోగ అవకాశాల్లో ఎదగాలని చూస్తున్నప్పటికీ సరైన అవకాశాలు రిజర్వేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వెనుకబాటుతనానికి గురవుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్థికంగా అంతో ఇంతో ఉంది కనుక తనలాంటివారు ఎమ్మెల్యేలు అయ్యారని అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ కే నరేందర్ బీసీ బిడ్డ అయినప్పటికీ రాజకీయ రంగంలో హార్థిక స్తోమత ఇతర అంశాలతో ఆయన కూడా కొట్లాడి మున్సిపల్ చైర్మన్ అయ్యారని ఈ సందర్భంగా ఉదహరించారు. అందరికీ ఇలాంటి పరిస్థితులు ఉండవని అలాంటి పరిస్థితులు రావాలంటే కులగన్నన తో సమగ్ర సర్వే జరిపి అందరికీ ఆ ఫలాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామారావు, మున్సిపల్ చైర్మన్ నరేందర్, చీమ వెంకన్న, కౌన్సిలర్లు శ్రావణి, పిల్లి శారద, కృష్ణవేణి, సర్వర్ పాషా, రాయికల్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాబర్ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, జమ్రుద్ ఖాన్, కుంకల్ల చెన్నయ్య, గంగ్రాతి బాలరాజు గౌడ్, కృష్ణారెడ్డి, బస్వమప్ప, రఘు, చంద్రశేఖర్, ముబారక్ ఖాన్, దిలీప్, అప్పి, ఇబ్రహీం, టిఆర్ఎస్ నాయకులు పిల్లి శేఖర్, చెరుకు శివ, చిన్న పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 6 :** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరి అయిన చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు మూడు లక్షల ఐదువేల రూపాయలు విలువైన చెక్కులు అందించినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు.బనిగండ్ల పాడు గ్రామానికి చెందిన కంభంపాటి నాగశివగణేష్ 32,500,సకునవీడు గ్రామానికి చెందిన బత్తుల వంశీ మోహనరావుకు 19,000,ఇనగాలి గ్రామానికి చెందిన కూరపాటి కృష్ణవేణికి 22,500,చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మంగళ పూడి జయప్రకాష్ కు 55,000,మీనవోలు గ్రామానికి చెందిన పసుపులేటి రామ్మూర్తికి 60,000,ఎర్రుపాలెం గ్రామానికి చెందిన పాముల మల్లేశ్వరికి 30,000,పెద్ద గోపవరం గ్రామానికి చెందిన నంద్రు రత్నంకు 60,000,తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కూరపాటి జయరావు 26,000 రూపాయల విలువైన చెక్కులను అందించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి,క్లస్టర్ ఇన్చార్జులు యన్న%శీ% పిచ్చిరెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య,పిల్లి బోసు బాబు,అనుమోలు వెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణరావు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పసుపులేటి వెంకట నారాయణ, షేక్ ఇస్మాయిల్,గుర్రాల పుల్లారెడ్డి,సాముసూరి కృష్ణార్జు రాజు,దేవరకొండ వెంకటరత్నం,షేక్ బాజీ, పర్వత రెడ్డి,సూరం శెట్టి రాజేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# నేడు దున్నపోతులతో యాదవులు సదర్ విన్యాసాలు

## అధిక సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఉత్సవ కమిటీ చైర్మన్ పుట్టల మహేష్ యాదవ్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** అందంగా అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని బాలనగర్ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ పుట్టల మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవులు ప్రతి యేటా దీపావళి సందర్భంగా సదర్ సమ్మేళనం జరుపడం అనవాయితీ అని, యాదవులు మాత్రమే సదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు. నవంబర్ 7 గురువారం సాయంత్రం ఐదు గంటలకు బాలనగర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ లో గల పెట్రోల్ బంక్ సమీపంలో పెద్ద ఎత్తున సదర్ ఉత్సవాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి యాదవ సోదరులు, వివిధ గ్రామాల ప్రజలు ప్రముఖులు అందరు హాజరై విజయవంతం చేయాల్సిందిగా మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## పోమల్‌పల్లి గ్రామంలో కుల గణన సర్వేలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని.. తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకే సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజారత్నం , ఎంపీడీవో రవిచంద్ర కుమార్, తహసిల్దార్ అజం అలి, వ్యవసాధికారి శిరీష , ఎంఈఓ చంద్రశేఖర్, ఎంపివో కిష్టప్ప , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ ,మాజీ సర్పంచ్ కృష్ణయ్య ఉప సర్పంచ్ రమేశ్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్, సురేష్ రెడ్డి , అంజయ్య ,రామ్ రెడ్డి , రాజశేఖర్, భాస్కర్ గౌడ్ , ఇబ్రహీం, అమేర్ , అంజయ్య , పెంటయ్య , రాములు , సురేష్ , లింగం , జంగయ్య , అఖిల్ , మనోహర్ , అజహర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.స్తులు వివాహం చేశారని ఇక వెంకన్న జీవితం దినదిన గండంగా మారిపోయిందని బాధిత కుటుంబ పరిస్థితులను హిమబిందు తక్షణమే స్పందించి రెండు నెలల సరిపడ నిత్యవసర సరుకులను అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు సంతోష్ బందారు కార్తీక్ కటుకూరి యాకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

## సమగ్ర కుల సర్వేతో బీసీలకు పెరుగనున్న రాజకీయ ప్రాతినిధ్యం

## మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్



**కల్వకుర్తి, నవంబర్ 06, (నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ అగ్ర నేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి బీసీలమంతా రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్ అన్నారు.మంగళవారం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకులగణనకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదరాబాద్ బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో ఏర్పాటు చేసిన సంప్రదింపులు,సలహాల సదస్సుకు రాహుల్ గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ద్వారా చేపట్టిన కులగణన తో బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్ స్పష్టం చేశారు.ఈ కులగణన తో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడంతో పాటు వెనుకబడిన తరగతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ సర్వే తోడ్పడుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు న్యాయం చేసే విధంగా నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులకు,పీసీసీ,ప్రజా ప్రతినిధులందరికీ బీసీ వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

# అయ్యగారిపల్లిలో చెక్కుల పంపిణి



**కురవి నవంబర్ 6 నవభూమి:** డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం సహకారంతో బుధవారం కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో అర్హులైన మద్ధినాల సురేందర్, షాగాని మంగమ్మ, తాడబోయిన ఐలమ్మ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ రెడ్డి, జక్కుల నాగన్న, సుఖేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్, బజ్జూరి చైతన్య రెడ్డి, సంజీవ రెడ్డి, మహమ్మద్ పాషా, వేమిసెట్టి ప్రసాద్, బుడిగె రవీందర్ లు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు, అలాగే ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర భిక్షం, దూదిమెట్ల రవి, గజ్జి లింగన్న, తొడుసు యాకన్న, నర్సింగం యాకన్న, దూదిమెట్ల వెంకన్న, బుర్ర ఐలేష్, బుడిగె రమేష్, మద్ధినాల నగేష్, నూకల రామచంద్రు, పొన్నెబోయిన శ్రీను, గడ్డం ఉపేందర్, బొల్లం గోపాల్, పొన్నెబోయిన లక్ష్మీ నారాయణ, దూదిమెట్ల కార్తీక్, కందిపాటి సురేష్, గజ్జి చంద్రయ్య, బుర్ర ఐలయ్య, బొల్లు వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

## సంక్షేమ ఫలాలు.. అందరికీ అందాలి

## మార్పు కోసమే..సమగ్ర సర్వే

## రంగాపూర్‌లో కుల గణన సర్వేలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని.. తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకే సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలం రంగాపూర్ లో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, వ్యవసాయ బ్యాంకు అధికారి సుధాకర్, ఎంపీఓ సింగ్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జంగ నరసింహులు, కొమ్ము కృష్ణ, దేపల్లెకుమార్ గౌడ్,చంద్రపాల్ రెడ్డి,జ్ఞానేశ్వర్,తోటరాజగోపాల్, మహేందర్, జటావత్ రాజు నాయక్, పాండురంగారెడ్డి, జే గోవర్ధన్ గౌడ్, రవీందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, తోట హనుమంతరావు, కావాలి కృష్ణ, తులసి రామ్, శ్రీను నాయక్, జింకల జంగయ్య, విజయ నాయక్, శేఖర్ గౌడ్, బి రాజు, రూప్ సింగ్, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు



**మోమిన్ పేట నవంబర్ 6 నవభూమి జిల్లా ప్రతినిధి-** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వై మహేందర్ రెడ్డిని బుధవారం ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని కట్టుబడి ఉన్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అన్యాయం చేయదని అందరికీ న్యాయం జరిగే విధంగా పార్టీ కృషి చేస్తుందన్నారు సాధారణ కార్యకర్తలకు సైతం కార్పొరేషన్ పదవులు కట్టబెట్టి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు సన్మానం చేసిన వారిలో జిల్లా మైనార్టీ నాయకులు మొహమ్మద్ అస్లమ్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సిఈఐఆర్ పోర్టల్ని వినియోగించుకోవాలి: ఎస్ఐ రఫీ



**ఏనుకూరు, నవభూమి, నవంబర్ 6:** సెల్ ఫోన్లో సి ఈ ఐ ఆర్ పోర్టల్ని వినియోగించుకోవాలని ఏన్కూరు ఎస్సై రఫీ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రఫీ విలేకరులతో మాట్లాడుతూ సెల్ఫోన్ వాడే వినియోగ దారులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ఈ యాప్ ద్వారా మీ మొబైల్ ను గుర్తించి వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు. మొబైల్ వాడే ప్రతి ఒక్క యూజర్లకు అవగాహన పెంచుకోవాలన్నారు. ఏనుకూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రెండు నెలల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకోగా ఈ యాప్ ద్వారా జూలూరుపాడు మండలంలో ఓ వ్యక్తి దగ్గర రికవరీ చేసి బుధవారం పోలీస్ స్టేషన్లోఅందజేయడం జరిగిందన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీలోని 14వ వార్డ్‌లో భవాని మాత గుడి నిర్మాణం

## స్లాబ్ నిర్మాణ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## గుడి నిర్మాణానికి నా వంతు సహాయ సహకారం ఉంటుంది...ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**షాద్నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నిర్మిస్తున్న భవాని మాత నూతన గుడి నిర్మాణానికి సంబంధించి ఈరోజు స్లాబ్ నిర్మాణ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్లాబ్ నిర్మాణం కార్యక్రమంలో పాల్గొని గుడి నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్స్ బచ్చలి నర్సింహా, పిల్లి శారద శేఖర్, యాదగిరి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ని కలిసిన మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్ రెడ్డి



**గండీడ్- నవభూమి:** వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఎర్రవల్లిలోనిలి వ్యవసాయ క్షేత్రంలో, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ పరిగి అదే విధంగా లిరాష్ట్రంలోలి జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

# పోస్టు చేయని ప్రేమలేఖ



లేత యవ్వనంలో నీ పేరు నా చెవులకు ఇంపుగా వినిపించి ఆహార్యమును చూడతోచి నే నిటారుగా చూసినప్పుడు కనిపించిన ఆ రూపానికి పింఛమొక్కటి తక్కువనిపించె. నిండు యవ్వనం లో నీ పేరు

మనో పత్రంపై శతకపద్యం వలె కన్నయ్యా ......అని వ్రాయతోచి కళ్ళు మూసి పిలిచినప్పుడు కనిపించిన ఆ ఫలితానికి వేణువొక్కటి లేదనిపించె.

ప్రౌఢ యవ్వనంలో నీ చూపు నా కళ్ళకు బంధనమై నిలిచి నీ నిండైన రూపమును వెనుదిరిగి చూసినప్పుడు కనిపించిన ఆ దేహ భాషకి పూలమాల వెయ్యతోచె. నేడు సహజీవనంలో నీ పేరు నా పేరు కన్న ముందు నిలిచి ఇరువురిఆహార్యమొకేరూపమై ఇరువురి లోచనమొకే గమ్యమై కలిసొచ్చిన ప్రాణానికి ప్రాణమిచ్చి ఇష్టవనవాసం చెయ్యతోచె.

**మృదుల తెలుగు అధ్యాపకురాలు.**

# నిరుపేద కుటుంబానికి ఎల్‌ఓసి చెక్కుని అందజేసిన ఎమ్మెల్యే



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 06 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సెగ్యం. లక్ష్మీ తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్నారని తెలుసుకున్న చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయల సి ఎం ఓ నుండి ఎల్ ఓ సి ని ఇప్పించారు.ఈ సందర్భంగా సెగ్యం లక్ష్మీ స్థానిక ఎం ఎల్ ఏ వివేక్ వెంకట స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్ పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే పై హైకోర్టు ఆదేశాలను పాటించాలి

## కులం మతం వద్దనుకునే స్వేచ్ఛ ఉండాలిచిలి భీమిరెడ్డి పుల్లారెడ్డి

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 6 :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కులం, మతం వద్దనుకునే స్వేచ్ఛ రాజ్యాంగం ఇచ్చిందని తెలంగాణ హైకోర్టు కూడా ఆదేశాలు మంగళవారం జారీ చేసిందని దీనికి ప్రత్యేక కాలం ఏర్పాటు చేసేదాకా ఈ సర్వే నిలిపివేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి వివరాలు సేకరణతో పాటు కుల,మత రాజకీయ వివరాలను సేకరించే విధంగా రూపొందించిన దరఖాస్తు నమూనాలో కులమతాల ను వద్దనుకునే వారి వివరాల కాలం కూడా ఉండాలని హైకోర్టు ఆదేశించటం హర్షనియమని భీమిరెడ్డి అన్నారు. వ్యక్తిగత గోప్యత ప్రతి మనిషి హక్కు అన్నారు. సేకరించిన వివరాలను ఎన్యుమరేటర్లు గోప్యంగా ఉంచాలన్నారు. ఇతరులకు అవి అందకూడదన్నారు. అన్ని కులాల్లోనూ పేదవారు ఉన్నారని రిజర్వేషన్లను ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఇవ్వాలని అప్పుడే సమాజంలోని అన్ని కులాల లో ఉన్న పేదవారు రిజర్వేషన్లు ఫలాలు పొందుతారని అప్పుడే అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందన్నారు. ఇప్పటివరకు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్న ప్రధాన కులాల్లో ఉప కులాల వారికి అవి అందని ద్రాక్ష గానే మిగిలాయన్నారు. ఏడు దశాబ్దాలుగా రిజర్వేషన్లు పొందిన కుటుంబాల వారే తిరగి పొందుతున్నారన్నారు. ఆ కుటుంబాల్లో మూడో తరం కూడా ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, రాజకీయ రిజర్వేషన్లు కూడా దక్కించుకోవడం బాధాకరమన్నారు. ఇలా అయితే వెనకబడిన అన్ని కులాల అభివృద్ధి ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కొక్క కులానికి ప్రత్యేకమైన రిజర్వేషన్లు ఉన్నాయన్నారు.

# బలహీన వర్గాల వారికి మేలు జరిగేందుకే ఆర్థిక సామాజిక రాజకీయ ఉపాధిపై సర్వే నిర్వహిస్తున్నాం

## రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**చేవెళ్ల శంకర్ పల్లి నవంబర్ 6 నవభూమి ఇంచార్జ్–** బలహీనవర్గాల వారికి మేలు జరిగేందుకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టినదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంకరపల్లి పట్టణంలోని తొమ్మిదో వార్డులో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకునే విధంగా ఒక ఆలోచన దృక్పథంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుని సర్వేను ప్రారంభించిందని అన్నారు. ఈ సర్వే పై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఎవరి రేషన్ కార్డులు తీయరని, ఇంకా వారి స్థితిగతుల వివరాలు సేకరించి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ మినహా 5344 మంది ఎన్యూమినేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కో ఎన్యూమినేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరచడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అందరు ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని మంత్రి కోరారుఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. ఒక్కో ఎన్యూమినేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు,వారి యొక్క ఆదాయ వివరాలు,ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ ను అతికించాలని తెలిపారు.

అనంతరము మంత్రి అక్కడ ఉన్న మూడు ఇండ్ల జాబితాను సేకరించి సమాచారం సేకరించినట్లు స్టిక్కర్ను అతికించారు.

ఈ విలేకరుల సమావేశములో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, సి పి ఓ సౌమ్య, డిపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



